India Media Monitor

# Andhra Jyothi

## Water purification plant at Janawada village

**Date: 04/01/2014 | Edition: Hyderabad | Page: 10 | Source: Bureau | Clip size (cm): W: 15 H: 18**



# జన్వాడలో జల 'ధార'

**ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం** | **సెలబ్రిటీల సందడి**

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడలో వాటర్ హెల్త్ ఇండియా ఆధ్వర్యంలో నెలకొల్పిన వాటర్ ప్లాంట్‌ను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి ఆనంద్ శర్మ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు ప్రాణాధారమైన నీటిని అందించేందుకు జలధార ఫౌండేషన్ చేస్తున్న కృషిని అభినందించారు. సామాజిక చైతన్యంతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపొచ్చని అన్నారు.

**బాలీవుడ్ నటుల సందడి**

ఈ కార్యక్రమంలో బాలీవుడ్ నటులు జాకీ ష్రాఫ్, గుల్షన్ గ్రోవర్, మాజీ మిస్ ఇండియా దియా మీర్జా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారిని గ్రామస్తులు ఆశ్చర్యంగా చూశారు. కొంత మంది యువత వారితో ఫొటో దిగేందుకు ఆసక్తి చూపారు.

**అమెరికా ప్రతినిధి రూ. 2వేల విరాళం**

జన్వాడ ప్రజలతో ఫొటోలు దిగుతున్న అమెరికా ప్రతినిధి నాన్సిపావెల్ ఓ వృద్ధురాలి కంటి ఆపరేషన్‌కు రెండు వేల రూపాయలు అందజేశారు. ఫొటో దిగుతున్న సమయంలో ఆమె పరిస్థితిని గమనించి సాయం చేశారు. కార్యక్రమంలో భారత దేశ అమెరికా మాజీ అంబాసిడర్ రిచర్డ్ సెలెస్టే, చేవెళ్ల ఎమ్మెల్యే కెఎస్.రత్నం, వాటర్ హెల్త్ ఇండియా ఫౌండర్ వికాష్ షా, వాటర్ హెల్త్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధి జాక్వెలిన్ లాండ్ క్విస్ట్, స్థానిక సర్పంచ్ వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్, శంకర్‌పల్లి)




ప్లాంట్‌కు వెందిన రిక్షాపై దియా మీర్జా



జాకీష్రాఫ్



విదేశీ సంస్థ ప్రతినిధులు బాలీవుడ్ నటులు



వాటర్ బాటిల్‌ను అందజేస్తున్న కేంద్ర మంత్రి ఆనంద శర్మ, నాన్సిపావెల్